


కెరటం న్యూస్
( సామాన్యుడి ఆయుధం )
శుక్రవారం 22 నవంబర్ 2024 తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ గుర్తింపు పొందిన మీడియా సంస్థ

## లగచర్ల ఘటనకు నిరసనగా... ఖమ్మంలో

# గర్జించిన గులాజీ దళం...



- గిరిజనులపై ప్రభుత్వ దమన కాండ అంటూ బీఆర్ఎస్ నేతల ఫైర్
- గిరిజనులకు మద్దతుగా ఖమ్మంలో ర్యాలీ
- ర్యాలీలో పాల్గొన్న బీఆర్ఎస్ నేతలు తాతా మధు, వద్దిరాజు, పువ్వాడ, సండ్ర, లింగాల తదితరులు



ఖమ్మం బ్యూరో, కెరటం న్యూస్

లగచర్ల గిరిజన రైతులపై కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న నిర్బంధకాండకు వ్యతిరేకంగా జరిగిన సంఘీభావ ర్యాలికి నాయకత్వం వహించిన ఎమ్మెల్సీ, ఖమ్మం జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు తాతా మధుసూదన్, ఎంపీ వద్దిరాజు రవిచంద్ర, మాజీ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్, మాజీ ఎమ్మెల్యేలు

## రేవంత్ పతనం కొడంగల్ నుంచే మొదలైంది...



- ఎంపీ వద్దిరాజు రవిచంద్ర
- హామీలను నెరవేర్చడంలో కాంగ్రెస్ విఫలమైంది..
- ముఖ్యమంత్రి రేవంత్ కు పాలన చేతగాక డైవర్షన్ పాలిటిక్స్ చేస్తుండు..
- కేసీఆర్ మహావృక్షం...
- రేవంత్ దమననీతిపై జాతీయ హక్కుల కమిషన్స్ ను కలిశాం
- గిరిజన, దళిత రైతులపై కేసుల్ని వెంటనే ఎత్తేయాలి
- లగచర్ల రైతులకు సంఘీభావం తెలుపుతూ ఖమ్మంలో బీఆర్ఎస్ భారీ ర్యాలీ

3

## చదువుతోనే సమాజంలో ఉన్నత స్థానం...

- జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్
- పందిళ్ళపల్లిలో ఆకస్మిక తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్

5



## చేపల మార్కెటింగ్ పై మత్స్యకారులు దృష్టి సారించాలి

- జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్

4



# లగచర్ల ఘటనకు నిరసనగా... ఖమ్మంలో గర్జించిన గులాబీ దళం...

(మొదటిపేజీ తరువాయి..)

సండ్ర వెంకట వీరయ్య, కొండబాల కోటేశ్వరరావు, మాజీ జడ్పీ చైర్మన్ లింగాల కమల్ రాజ్, ఏనుగుల రాకేష్ రెడ్డి. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అమాయక గిరిజన ప్రజలపై రాష్ట్రంలో అధికారంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం దౌర్జన్యం చేస్తే దానికి వ్యతిరేకంగా బిఆర్ఎస్ పార్టీ ప్రజా క్షేత్రంలో పోరాటం చేస్తుందని అన్నారు. సీఎం రేవంత్ రెడ్డి తన సొంత కుటుంబ ప్రయోజనాల కోసం అమాయక గిరిజన ప్రజల జీవితాలతో చెలగాటం ఆడుతున్నారు..రాష్ట్రంలో పరిపాలన కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో పిచ్చోడి చేతిలో రాయిలాగా మారింది. కెసిఆర్ నాయకత్వంలో కొట్లాడి సాధించుకున్న తెలంగాణ దశాబ్ద కాలంలో దేశానికి దిక్సూచిగా మారితే రేవంత్ రెడ్డి నాయకత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం సంవత్సర కాలంలోని రాష్ట్రాన్ని అంధకారంలోకి నెట్టిందని విమర్శించారు. తెలంగాణ రాకముందు దండగ అని భావించిన వ్యవసాయాన్ని తెలంగాణ సాధించుకున్న తర్వాత తెలంగాణ రైతుల వ్యవసాయాన్ని పండుగ మార్చిన ఘన చరిత్ర కేసీఆర్ సబి కొనియాడారు. అదే వ్యవసాయాన్ని రేవంత్ రెడ్డి నాయకత్వంలో కాంగ్రెస్ ప్రభుత్వం మరల దివాళా తీయించే పరిస్థితికి వచ్చిందని విమర్శించారు. లగచర్ల రైతులకు సంఘీభావం తెలుపుతూ ఈరోజు పెవిలియన్ గ్రౌండ్ నుండి అంబేద్కర్ సెంటర్ జడ్పీ సెంటర్ వరకూ భారీ నిరసన ర్యాలీలో



బిఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు కదం తొక్కారు. పెవిలియన్ గ్రౌండ్ నుండి గిరిజన రైతు సోదరులతో కలిసి పార్టీ నాయకులు, కార్యకర్తలు మరియు ముఖ్య నాయకులకు ప్రభుత్వ విధానాన్ని నిరసిస్తూ.. అరెస్టు చేసిన గిరిజన రైతులను వెంటనే విడుదల చేయాలని, ఫార్మసిటీ కోసం బలవంతంగా రైతుల నుండి భూమిని లాక్కునే నిర్ణయాన్ని ప్రభుత్వం విరమించుకోవాలని డిమాండ్ చేస్తూ పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. ఎమ్మెల్సీ, ఖమ్మం జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు తాతా మధుసూదన్ ఆధ్వర్యంలో నిర్వహించిన సంఘీభావ ర్యాలీలో పాల్గొన్న రాజ్యసభ సభ్యుడు వద్దిరాజు రవిచంద్ర, మాజీ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్, మాజీ ఎమ్మెల్యేలు సండ్ర వెంకట వీరయ్య, కొండబాల కోటేశ్వరరావు, మాజీ జెడ్పీ చైర్మన్ లింగాల కమల్ రాజు, ఏనుగుల రాకేష్ రెడ్డి, ఎం.డి ఖమర్, గుండాల కృష్ణ, ఉప్పల వెంకట రమణ, బీరెడ్డి నాగచంద్రారెడ్డి తదితరులు ఉన్నారు. జిల్లా పార్టీ నాయకత్వం పిలుపుమేరకు రేవంత్ రెడ్డికి, కాంగ్రెస్ ప్రభుత్వానికి ప్రభుత్వానికి కనువిప్పు కలిగించేందుకు చేపట్టిన నిరసన కార్యక్రమాన్ని పెద్ద ఎత్తున పాల్గొన్న పాలేరు, సత్తుపల్లి, ఖమ్మం, మధిర, వైరా నియోజకవర్గ గిరిజన రైతు నాయకులకు, పార్టీ నాయకులకు, కార్యకర్తలకు అభినందనలు తెలిపిన ఖమ్మం జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు ఎమ్మెల్సీ తాతా మధుసూదన్. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు బెల్లం వేణుగోపాల్, పగడాల నాగరాజు, అజ్మీర వీరు నాయక్, ఉన్నం బ్రహ్మయ్య, లక్ష్మా రెడ్డి, బాణాల వెంకటేశ్వర్లు, బాషబోయిన వీరన్న, మద్దెల రవి, ఆసిఫ్ పాషా, కనుమూరి వేంకటేశ్వర రావు, రావూరి శ్రీనివాస రావు, పంబి సాంబశివ రావు మరియు నాయకులు బచ్చు విజయ్ కుమార్, బిచ్చాల తిరుమలరావు, కట్టా అజయ్ బాబు, వర ప్రసాద్, ఇంటూరి శేఖర్, తోట రామారావు, శీలంశెట్టి వీరభద్రం, కట్టా కృష్ణార్జున రావు, ముళ్ళపాటి సీతారాములు, పిన్ని కోటేశ్వర రావు, మెంటెం రామారావు, మక్బూల్, తోట వీరభద్రం, కొల్లు పద్మ, చామకూరి రాజు, మాటేటి కిరణ్, మహర్షి కొల్లిపర, సద్దాం, ఉద్యమకారులు బొమ్మెర రామ్మూర్తి, దోకుపర్తి సుబ్బారావు, పగడాల నరేందర్, లింగనబోయిన సతీష్, ఖమ్మం జిల్లా ఐదు నియోజకవర్గాల ముఖ్య నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# విద్యార్థులకు స్పోర్ట్స్ కిట్లను అందజేసిన లయన్స్ క్లబ్..





- అన్ని రంగాల్లో విద్యార్థులు రాణించాలి
- పీఎంజేఎఫ్ లయన్ రేపాల
- లయన్స్ క్లబ్ అధ్యక్షులు డాక్టర్ బొల్లికొండ

**ఖమ్మం టౌన్, కెరటం న్యూస్ ప్రతినిధి**

ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులు విద్యతో పాటు అన్ని రంగాలలో రాణించాలని పి ఎం జె ఎఫ్ లయన్ రేపాల మదన్మోహన్, లయన్స్ క్లబ్ ఖమ్మం అధ్యక్షులు డాక్టర్ బొల్లికొండ శ్రీనివాసరావులు అన్నారు. గురువారం కూసుమంచి, చేగొమ్మ గ్రామాలలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలోని ఒక్కో పాఠశాల విద్యార్థులకు పదివేల రూపాయలు విలువచేసే స్పోర్ట్స్ కిట్లను అందజేశారు. యువజన సాధికారిక జిల్లా అధ్యక్షురాలు మాట్లాడుతూ విద్యార్థులు నైపుణ్యాలపై అవగాహన పెంపొందించుకోవాలన్నారు. ఈ సందర్భంగా లయన్స్ క్లబ్ విద్యార్థుల అభ్యున్నతి కాంక్షిస్తూ చేగమ్మ కూసుమంచి పాఠశాలల విద్యార్థులకు ఒక్కో పాఠశాలకు పదివేల రూపాయలు విలువ చేసే రెండు స్పోర్ట్స్ కిట్లను అందజేశారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ కార్యదర్శి గెల్లా శ్రీరామ్, పిడీజీ పీఎంజేఎఫ్ లయన్ మోతుకూరి మురళీధర్, లయన్ డాక్టర్ డి పి సి రావు, విశ్వేశ్వరరావు, దుర్గా నాగేశ్వరరావు, వి వెంకయ్య, పాఠశాలల ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయులు డి విక్రమ్ రెడ్డి, టి చంద్రశేఖర్, పిడిఎస్ రాజు, బి పాపారావు తదితరులు పాల్గొన్నారు.



## చెకుముకి టాలెంట్ టెస్ట్‌లో మండల ఫస్ట్ శ్రీ ఆదర్శ



**చింతకాని, కెరటం న్యూస్**

జన విజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో మండల స్థాయి చెకుముకి ప్రతిభా పరీక్ష చింతకాని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో గురువారం నిర్వహించారు. మండల వ్యాప్తంగా ఉన్న 15 ప్రభుత్వ , ప్రైవేటు పాఠశాలలకు చెందిన ఎనిమిది, తొమ్మిది, పదో తరగతి విద్యార్థులు ఈ ప్రతిభా పరీక్షకు హాజరయ్యారు. ఈ ప్రతిభా పరీక్షలో నాగులవంచ శ్రీ ఆదర్శ హై స్కూల్ విద్యార్థులు ప్రథమ స్థానం సాధించారు. పాఠశాలలో పదో తరగతి చదువుతున్న జక్కుల నవనీత్, తొమ్మిదవ తరగతి చదువుతున్న జక్కుల భాను ప్రసాద్, ఎనిమిదో తరగతి చదువుతున్న మందా నిరోషాలు ప్రథమ స్థానం సాధించారు. ప్రభుత్వ పాఠశాల ఇంగ్లీష్ మీడియం విభాగంలో చింతకాని హై స్కూల్ విద్యార్థులు ప్రథమస్థానం, తెలుగు మీడియం విభాగంలో పందిళ్ళపల్లి పాఠశాల విద్యార్థులు ప్రథమ స్థానం సాధించారు. వీరికి చింతకాని ఎంఈఓ వీరపనేని శ్రీనివాసరావు, చింతకాని, లచ్చగూడెం హై స్కూల్ హెచ్ఎంలు బీ.వీ. శర్మ , మహమ్మద్ హుస్సేన్, జన విజ్ఞాన వేదిక మండల బాధ్యులు ప్రవీణ్ , రాజయ్య, సీతారామారావు పాల్గొన్నారు.

## నేడు చింతకానికి ట్రబుల్ షూటర్ హరీష్

- హరీష్ రావు పర్యటనను జయప్రదం చేయండి... లింగాల కమల్ రాజు



**చింతకాని, కెరటం న్యూస్ ప్రతినిధి**

చింతకాని మండలం పాతర్లపాడు, నాగిలిగొండ ప్రొద్దుటూరు, నేరడ, లచ్చగూడెం గ్రామాల్లో పలు శుభకార్యాలకు హాజరవుతూ... నేడు చింతకాని మండలం లో జరగబోయే హరీష్ రావు పర్యటన విజయవంతం చేయాలని మండలంలో విస్తృతంగా పర్యటించారు. పాతర్లపాడు గ్రామంలో ఎంద్రాతి నరేష్ కుమార్తెల ఓనిల అలంకరణ వేడుకకు హాజరై చిన్నారులను ఆశీర్వదించారు. అనంతరం నాగిలిగొండ గ్రామంలో ప్రవీణ్ కుమార్తె ల ఓనిల అలంకరణ వేడుకకు హాజరై చిన్నారులను ఆశీర్వదించారు. ప్రొద్దుటూరులో పెంట్యాల సైదులు స్వల్ప అస్వస్థతతో ఉండటంతో వారిని పరామర్శించారు. నేరడ గ్రామం లో నన్నక కోటయ్య నూతన గృహప్రవేశం ఇటీవల జరగగా వారిని కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో చింతకాని బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు పెంట్యాల పుల్లయ్య, కార్యదర్శి బొడ్డు వేంకట రామారావు, మాజీ వైస్ ఎంపిపి గురిజాల హనుమంతరావు,రైతు నాయకులు మంకెన రమేష్, బీఆర్ఎస్ నాయకులు వేముల నర్సయ్య, బండి రామారావు, గద్దం శ్రీను, చాట్ల సురేష్, నన్నక కోటయ్య, కోపూరి నవీన్ తదితర బీఆర్ఎస్ పార్టీ ముఖ్య నాయకులు కార్యకర్తలు హాజరైనారు.

# రేవంత్ పతనం కొడంగల్ నుంచే మొదలైంది...

- ఎంపీ వద్దిరాజు రవిచంద్ర
- హామీలను నెరవేర్చడంలో కాంగ్రెస్ విఫలమైంది..
- ముఖ్యమంత్రి రేవంత్ కు పాలన చేతగాక డైవర్షన్ పాలిటిక్స్ చేస్తుండు..
- కేసీఆర్ మహావృక్షం...
- రేవంత్ దమననీతిపై జాతీయ హక్కుల కమిషన్స్ ను కలిశాం
- గిరిజన, దళిత రైతులపై కేసుల్ని వెంటనే ఎత్తేయాలి
- లగచర్ల రైతులకు సంఘీభావం తెలుపుతూ ఖమ్మంలో బీఆర్ఎస్ భారీ ర్యాలీ





**ఖమ్మం బ్యూరో, కెరటం న్యూస్**

ప్రజలకిచ్చిన హామీలను నెరవేర్చడంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఘోరంగా విఫలమైందని భారత రాష్ట్ర సమితి (బీఆర్ఎస్) పార్లమెంటరీ పార్టీ డిప్యూటీ లీడర్ వద్దిరాజు రవిచంద్ర మండిపడ్డారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి పాలన చేతకాక డైవర్షన్ పాలిటిక్స్ చేస్తున్నారని విమర్శించారు. తెలంగాణ రాష్ట్రాన్ని సాధించి పెట్టి 10ఏండ్ల పాటు గొప్పగా అభివృద్ధి చేసిన మహావృక్షం వంటి కేసీఆర్ గారిని ఉద్దేశించి ముఖ్యమంత్రి అనుచిత వ్యాఖ్యలు చేయడం తీవ్ర అభ్యంతరకరమన్నారు.కొడంగల్ నియోజకవర్గం లగచర్లలో రైతులపై ప్రభుత్వ దమననీతిని, దౌర్జన్యాలను నిరసిస్తూ బీఆర్ఎస్ ఖమ్మంలో గురువారం సాయంత్రం భారీ ర్యాలీ నిర్వహించింది. పెవిలియన్ గ్రౌండ్స్ నుంచి ప్రారంభమైన నిరసన ప్రదర్శనలో బీఆర్ఎస్ శ్రేణులు, గిరిజన మహిళలు నల్లకండువాలు,బ్యాడ్జీలు ధరించి,కాగడాలు చేబూని మయూరి సెంటర్, పాత బస్టాండ్,వైరా రోడ్డు మీదుగా జెడ్పీ చౌరస్తా అంబేద్కర్ విగ్రహం వరకు కొనసాగారు. ఈ ర్యాలీలో ఎంపీ రవిచంద్ర మాజీ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్, పార్టీ జిల్లా అధ్యక్షుడు తాతా మధు, మాజీ ఎమ్మెల్యే సండ్ర వెంకటవీరయ్య తదితర ప్రముఖులతో కలిసి నడిచారు.ఈ సందర్భంగా ఎంపీ వద్దిరాజు మాట్లాడుతూ, తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్,పరిశ్రమల మంత్రి కేటీఆర్ రంగారెడ్డి జిల్లా ముచ్చర్ల, దాని పరిసరాలలో 14వేల ఎకరాలు సేకరించి అంతర్జాతీయ స్థాయిలో ఫార్మా సిటీని నెలకొల్పే సమయంలో ఎన్నికలు రావడం జరిగిందన్నారు. ముఖ్యమంత్రి పదవి చేపట్టిన రేవంత్ దానిని పక్కనపెట్టి తన నియోజకవర్గం కొడంగల్ లో ఫార్మా కంపెనీలు పెట్టేందుకు గిరిజన,దళిత,బీసీ రైతులకు ఏ మాత్రం ఇష్టం లేకున్నా భూముల్ని బలవంతంగా లాక్కుంటున్నారని ఎంపీ రవిచంద్ర ఆందోళన వ్యక్తం చేశారు. బడుగు బలహీన వర్గాలకు చెందిన రైతులపై పోలీసుల చేత దాడులు చేయించడాన్ని, దమనకాండకు పాల్పడాన్ని జాతీయ మానవ హక్కుల, ఎస్సీ, ఎస్టీ, మహిళా కమిషన్స్ దృష్టికి తీసుకెళ్లామని ఆయన వివరించారు. రేవంత్ రెడ్డిపై కొడంగల్ నుంచే తిరుగుబాటు మొదలైందని,రైతుల ఆగ్రహానికి గురికాక తప్పదన్నారు.లగచర్ల రైతులపై బనాయించిన కేసుల్ని వెంటనే ఎత్తేయాలని,జైళ్లలో ఉన్న వాళ్లను విడుదల చేయాలని ఎంపీ రవిచంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ఈ నిరసన ప్రదర్శనలో జెడ్పీ మాజీ చైర్మన్ లింగాల కమల్ రాజ్, మాజీ ఎమ్మెల్యే కొండబాల కోటేశ్వరరావు, బీఆర్ఎస్ నాయకులు ఆర్జేసీ కృష్ణ,కూరాకుల నాగభూషణం, రాకేష్ రెడ్డి,పగడాల నాగరాజు, బచ్చు విజయ్ కుమార్,శీలంశెట్టి వీరభద్రం, బొమ్మెర రాంమూర్తి, తోట వీరభద్రం, తోట రమేష్ తదితరులు పాల్గొన్నారు. ర్యాలీ పొడుగుతా గులాబీ కండువా లు ధరించిన,జెండాలు చేతబట్టిన బీఆర్ఎస్ శ్రేణులు కాంగ్రెస్ ప్రభుత్వానికి, రేవంత్ రెడ్డికి వ్యతిరేకంగా పెద్ద పెట్టున నినాదాలిచ్చారు.

## టీఆర్ఆర్ ఆర్థో హాస్పిటల్ సందర్శించిన భద్రాచలం ఎమ్మెల్యే





**ఖమ్మం టౌన్, కెరటం న్యూస్**

టీఆర్ఆర్ ఆర్థో అండ్ యాక్సిడెంట్ కేస్ యూనిట్ హాస్పిటల్లో సందర్శించి డాక్టర్ తోట లక్ష్మణ్ కుమార్ ను ఆశ్వీరధించిన భద్రాచలం ఎమ్మెల్యేతెల్ల%శీ% వెంకట్ రావు గురువారం నాడు తో టీఆర్ఆర్ ఆర్థో అండ్ ఆక్సిడెంట్ యూనిట్ హాస్పిటల్ కు వచ్చి డాక్టర్ను ఆశీర్వదించి సన్మానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గారు మాట్లాడుతూ మంచి పేరు ప్రఖ్యాతను సంపాదించుకోవాలని డాక్టర్ పదవికి వెన్ని తెచ్చే విధంగా ఉండాలని అదే విధంగా పేద ప్రజలకు ఉచితంగా వైద్య సదుపాయం కల్పించి మంచి గుర్తింపు తెచ్చుకోవాలని ఈ సందర్భంగా వారు తెలియజేసినారు ఈ కార్యక్రమంలో శీలంశెట్టి వీరభద్రం పాల్గొన్నారు.

## హమాలీ కార్మికుడుకి ఆర్థిక సహాయం...



**ఖమ్మం టౌన్, కెరటం న్యూస్**

సీఐటీయూ ఖమ్మం టూ టౌన్ కమిటీ ఆధ్వర్యంలో ఇటీవల అనారోగ్యానికి గురి అయిన భూమా రామారావుకు రూ. 10 వేలు ఆర్థిక సహాయం అందించారు. ఈ సందర్భంగా బైపాస్ రోడ్ పెద్ద కూరగాయల మార్కెట్ హమాలీ యూనియన్ గౌరవ అధ్యక్షులు(సీఐటీయూ) వై విక్రమ్ మాట్లాడుతూ కూరగాయల మార్కెట్ హమాలీలు మరింత ఐక్యంగా వుండి పేద కార్మికులకు ఆర్థిక సహకారం అందించడం అభినందించదగ్గ విషయం అని తెలిపారు. మార్కెట్ లో ఏ హమాలీ కు ఇబ్బంది వచ్చినా అన్నీ రకాలుగా సహకారం ఇవ్వడం కార్మికుల ఐక్యతకు నిదర్శనం అని తెలిపారు. ప్రభుత్వం నుంచి కార్మికులకు అందవలసిన ఇతర బెనిఫిట్స్ కూడా సీఐటీయూ ఆధ్వర్యంలో అధికారులతో మాట్లాడి సహాయం అందిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో హమాలీ యూనియన్ అధ్యక్ష కార్యదర్శులు గొడుగు సైదులు, సీతయ్య నాయకులు అరిగ బీరప్ప, ఆకుల వెంకటేశ్వర్లు, సత్యనారాయణ, బడిసే రామకృష్ణ, శనిగారపు శ్రీను, బడిక నరసింహారావు పాల్గొన్నారు.

# అడ్వీ టెక్నాలజీకు ఎంపికైన 8 మంది యస్.బి.ఐ.టి. విద్యార్థులు





**ఖమ్మం ఎడ్యుకేషన్, కెరటం న్యూస్**

ప్రముఖ అంతర్జాతీయ సంస్థ అడ్వీ టెక్నాలజీ కు తమ కళాశాల నుండి 8 మంది విద్యార్థులు ఎంపికైనట్లు కళాశాల చైర్మన్ జి. కృష్ణ తెలిపారు. గురువారం కళాశాల ప్రాంగణంలో నిర్వహించిన ప్లేస్మెంట్స్కు ముఖ్య అతిథిగా హాజరైన కృష్ణ, విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగిస్తూ, ఇంజనీరింగ్ విద్యార్థులు అన్ని టెక్నాలజీలపై అవగాహనా కలిగి ఉండాలని సూచించారు. డ్రైవర్లెస్ వెహికిల్స్ మరియు రోబోటిక్స్ కూడా ఇలా ఆవిర్భవించినవే అని వారు గుర్తు చేసారు. మేక్ ఇన్ ఇండియా వారి సౌజన్యంతో నిర్వహించే ప్రాజెక్టుకు క్లేయింట్ అయిన అడ్వీ టెక్నాలజీ తమ కళాశాలను సందర్శించటం, తమ విద్యార్థులను ఎంపిక చేయటం పట్ల కళాశాల సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ డా? జి. ధాత్రి హర్షం వ్యక్తం చేసారు. గ్రాడ్యుయేట్ ట్రైనీ ఇంజనీర్ కు జరిగిన ఎంపికలో ప్రతిభ చూపించిన 8 మంది విద్యార్థులకు వార్షిక వేతనంగా 7 నుంచి 8 లక్షల రూపాయలు అందుతుందని వారు తెలిపారు. విద్యార్థులు అంది వచ్చిన అవకాశాన్ని సద్వినియోగ పరచుకోవాలని కళాశాల ప్రిన్సిపల్ డా? జి. రాజ్ కుమార్ తెలిపారు. వైద్య, రోబోటిక్స్, టెలీకమ్యూనికేషన్ రంగాలలో రానున్న రోజులలో విపరీతమైన టెక్నాలజీ కొరత ఏర్పడుతుందని, ఆయా రంగాలలో విద్యార్థులు నైపుణ్యత సాధించాలని వారు సూచించారు. ఈ కార్యక్రమంలో అడ్వీ గ్రూప్ ఆఫ్ కంపెనీస్ సి.ఈ.ఓ. డా? మనుసూధన్ బి.యస్., చీఫ్ ఆపరేషన్స్ ఆఫీసర్ లలిత. యస్., కళాశాల అకడమిక్ డైరెక్టర్స్, గంధం శ్రీనివాసరావు, డా? ఎ.వి.వి. శివ ప్రసాద్, గుండాల ప్రవీణ్ కుమార్, డా౹౹ జె. రవీంద్రబాబు, డా? యన్. శ్రీనివాసరావు, టి.పి.ఒ. యన్. సవిత, కోఆర్డినేటర్ జి. ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

## జిల్లాస్థాయి సైన్స్ ఫెయిర్‌లో ప్రతిభ కనబరిచిన సమీరా

- జిల్లాస్థాయిలో రెండవ బహుమతి గెలుపొందిన సమీరాకు అభినందన వెల్లువ



**కెరటం న్యూస్ ప్రతినిధి దుమ్ముగూడెం నవంబర్ 21:** ప్రోత్సాహం అందించాలి గాని ప్రతిభకు కొదవలేదు అని చాటి చెబుతుంది గిరిజన సంక్షేమ శాఖ భద్రాచలం ఐటిడిఏ నిర్వహణలో ఉన్న దుమ్ముగూడెం మండలం కె రేగుబల్లి ( లక్ష్మీనగరం ) ఆశ్రమ పాఠశాలకు కుంజా సమీరా. నిరుపేద ఆదివాసి కుటుంబంలో జన్మించిన సమీరా చదువుతోపాటు వినూత్నంగా ఆలోచించడం కొత్త విషయాలను తెలుసుకోవాలని కొత్తగా ఏదైనా ఆవిష్కరించాలని తపన ఈ విద్యార్థినిలో ఓ ప్రత్యేక లక్షణం. తాను చదువుతున్న తరగతులు పెరుగుతున్న కొద్దీ తాను ఏదైనా సాధించాలన్న పట్టుదల కూడా పెరుగుతూనే వచ్చింది. ఆ పట్టుదలే ఈ విద్యార్థిని అనేక విభాగాలలో తనను అగ్రభాగాన నిలిపింది. ఇటీవలే భద్రాచలం ఐ టి డి ఏ లో నిర్వహించిన ఓ కార్యక్రమంలో ఆదివాసీ సంస్కృతులు సాంప్రదాయాలు ఆదివాసీల భాషా వ్యవహారాలపై అనర్గళంగా ప్రసంగించి అధికారులతో ఔరా అనిపించుకున్న ఈమె ఈ విభాగంలో మొదటి బహుమతి సాధించింది.తాజాగా ఈనెల 18, 19, 20 తేదీలలో అన్నపురెడ్డిపల్లి లో జిల్లాస్థాయి సైన్స్ ఫెయిర్ నిర్వహించగా వివిధ పాఠశాలలకు చెందిన విద్యార్థులు సుమారు 900 రకాల ప్రాజెక్టులతో పాల్గొని తమ తమ ప్రాజెక్టులను ప్రదర్శించారు. ఈ జిల్లా స్థాయి సైన్స్ ఫెయిర్ లో కె రేగుబల్లి 1 పాఠశాలకు చెందిన కుంజ సమీరా " వేస్ట్ మేనేజ్మెంట్ ప్లాస్టిక్ బ్రిక్స్ " ప్రాజెక్టు ఉత్తమ ప్రదర్శన ప్రదర్శించగా సమీర జిల్లాస్థాయిలో ద్వితీయ బహుమతి గెలుపొందింది. జిల్లా స్థాయి సైన్స్ ఫెయిర్ లో ద్వితీయ బహుమతి గెలుపొందిన సమీరాకు ప్రశంసలు అభినందనల వెల్లువెత్తాయి. గురువారం కే రేగుబల్లి 1 పాఠశాలలో ఏర్పాటుచేసిన అభినందన సభలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు సకినం సావిత్రి ఉపాధ్యాయ బృందము సమీరాను ప్రశంసించి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయురాలు సకినం సావిత్రి మాట్లాడుతూ జిల్లా స్థాయి సైన్స్ ఫెయిర్ లో కె సమీరా ద్వితీయ బహుమతి సాధించి పాఠశాలకు పాఠశాల ఉపాధ్యాయులకు గుర్తింపు తెచ్చిందని కొనియాడారు. పాఠశాల పతి విద్యార్థిని సమీరాను ఆదర్శంగా తీసుకుని మెదడును ఆలోపే ఆలోచింపజేసి అనేక విభాగాలలో కొత్త కొత్త ఆవిష్కరణలు చేపట్టాలని అన్నారు. విజ్ఞానం అనేది విద్యార్థులకు ఒక సంపద లాంటిదని విద్యార్థులు ఆ సంపదను ఉపయోగించడంతోనే కొత్త కొత్త ఆవిష్కరణలు ఆవిష్కరించబడతాయని అన్నారు. ఈ సందర్భంగా మండల స్థాయిలో నిర్వహించిన చెకుముకి టాలెంట్ టెస్ట్ లో ద్వితీయ బహుమతి గెలుపొందిన విద్యార్థులను అభినందించారు. సమీరా ను అభినందించిన వారిలో సైన్స్ గై ఉపాధ్యాయిని జి లత, ఎస్ వెంకటేశ్వర్లు డి సుజాత, వి విజయలక్ష్మి, ఈ. జేబీ తదితరులు ఉన్నారు.

# చేపల మార్కెటింగ్ పై మత్స్యకారులు దృష్టి సారించాలి

- జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్





**ఖమ్మం బ్యూరో, కెరటం న్యూస్**

చేపల మార్కెటింగ్ పై మత్స్యకారులు దృష్టి సారించాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అన్నారు. గురువారం కలెక్టర్, ఖమ్మం ఎంబీ గార్డెన్స్ లో నిర్వహించిన ప్రపంచ మత్స్యకార దినోత్సవ వేడుకల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ నేడు ప్రపంచ మత్స్యకార దినోత్సవం జరుపుకుంటున్నామని, వ్యవసాయ ఉత్పత్తుల కంటే ఎక్కువగా మత్స్యకారులు అందించే చేపలు ఆరోగ్యానికి చాలా మంచివని అన్నారు. దేశం ఎదిగే కొద్దీ ప్రజల అవసరాలు కూడా పెరుగుతున్నాయని, పౌష్టిక ఆహారంలో అతి కీలకమైనవి చేపలని, ఇది సైన్స్ నిర్ధారించిందని కలెక్టర్ తెలిపారు. ఆర్థికంగా కూడా చిన్న ప్రాంతంలో మంచి అభివృద్ధి మత్స్యకార రంగంలో లభిస్తుందని అన్నారు. రైతులు తమ దగ్గర ఉన్న పొలాల లో ఫిష్ పాండ్ పెట్టుకోవాలని కలెక్టర్ సూచించారు. అడవులు తగ్గడం, వ్యవసాయంలో అధికంగా రసాయనాలు, ఎరువులు వాడకం వల్ల పర్యావరణంలో మార్పులు వస్తున్నాయని శాస్త్రవేత్తల అధ్యయనం చెబుతుందని, మత్స్యకారుల వల్ల ఇటువంటి ప్రమాదం ఉండదని అన్నారు. వైరా రిజర్వాయర్ పర్యటన సందర్భంగా మత్స్య కారులతో గడిపినప్పుడు వారిలో సంకల్పం, ధైర్యం కనిపించిందని, ఇది చాలా శ్రమతో కూడుకున్న పని అని, దీని వల్ల సమాజంలో అనేక మందికి ఆరోగ్యం, పౌష్టికాహారం లభిస్తుందని అన్నారు. చేపల ఉత్పత్తిని పెంచేందుకు ప్రభుత్వం ఉచితంగా చేప పిల్లల పంపిణీ వంటి కార్యక్రమాలు అమలు చేస్తుందని అన్నారు. మన చేపలకు మార్కెటింగ్ చేసుకోవడంపై దృష్టి సారించాలని, చేపలకు ఎక్కడ డిమాండ్ ఉంటుంది, ఎక్కడ విక్రయిస్తే అధిక లాభాలు ఉంటాయనే వాటిని పరిశీలించాలని అన్నారు. మత్స్యకార సంఘాలలో సభ్యత్వ నమోదు, కుంటలు, చెరువులలో వాటాలపై ఎంత దృష్టి సారిస్తామో, లాభం పొందడంపై అంతే దృష్టి సారించాలని అన్నారు. మత్స్యకార సంఘాలు డిమాండ్ ఉన్న చోట్ల చేపల విక్రయానికి చర్యలు చేపడితే ప్రస్తుతం వచ్చే లాభం కంటే అధికంగా వచ్చే అవకాశాలు ఉందని అన్నారు. రాబోయే సంవత్సర కాలంలో మత్స్యకార సంఘం అధ్యక్షులు, జిల్లా అధికారిల సమన్వయంతో పని చేస్తూ మార్కెటింగ్ వ్యవస్థలను ఏర్పాటు చేసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఇంచార్జ్ జిల్లా మత్స్య శాఖ అధికారి శివ ప్రసాద్, మత్స్యకార సంఘం ప్రతినిధులు, మత్స్యకారులు, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## వాల్యా నాయక్ అంత్యక్రియల్లో పాల్గొన్న కొత్వాల



**ఖమ్మం బ్యూరో, కెరటం న్యూస్**

వైరా శాసనసభ్యులు మాలోత్ రాందాస్ నాయక్ సోదరుడు, సర్పంచ్ ల సంఘం మాజీ జిల్లా అధ్యక్షులు మాలోత్ బలరాం తండ్రి, మాలోత్ వాల్యా నాయక్ మరణించారు. లక్ష్మీదేవిపల్లి మండలం పరిధిలోని కోరుకొండ రామవరం లోని ఆయన స్వగృహంలో గురువారం వాల్యా నాయక్ భౌతికకాయానికి డీసీఎంఎస్ చైర్మన్, రాష్ట్ర మార్క్‌ఫెడ్ డైరెక్టర్ కొత్వాల శ్రీనివాసరావు పూలమాల వేసి నివాళులర్పించారు. ఆయన అంత్యక్రియల్లో పాల్గొన్నారు. ఎమ్మెల్యే రాందాస్ నాయక్, బలరాం లను పరామర్శించి, ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ కార్యక్రమాల్లో కాంగ్రెస్ నాయకులు ఏనుగుల అర్జునరావు, చింతలపూడి రాజశేఖర్, మండే హన్మంతరావు, మాలోత్ కోటి నాయక్, వెంకటేశ్వర్లు, మడిపెల్లి శ్రీనివాసులు, చిమటా నాగేశ్వరరావు, తదితరులు పాల్గొన్నారు.

## సేవా గుణం కలిగి ఉండాలి



**ఖమ్మం రూరల్, కెరటం న్యూస్**

ప్రతి ఒక్కరూ సేవా గుణాన్ని కలిగి ఉండాలని అన్నం సేవా ఫౌండేషన్ వ్యవస్థకులు అన్నం శ్రీనివాసరావు అన్నారు.మండలంలోని తెల్దారుపల్లి గ్రామానికి చెందిన బోడపట్ల వీరబాబు-నమ్రత ఏకైక కుమార్తె బోడపట్ల శ్రీతనిష్క పుట్టినరోజు సందర్భంగా ఖమ్మం నగరంలోని అన్నం ఫౌండేషన్ లోని అనాథ,దివ్యాంగ,వయోవృద్ధ,మతిస్థిమితం లేని 224 మందికి గురువారం అన్నదానం చేశారు.ఈ సందర్భంగా వీరబాబు-నమ్రత దంపతులను ప్రత్యేకంగా అభినందించారు.ప్రతి ఒక్కరు అభాగ్యుల పట్ల దయగుణం కలిగి ఉండాలని వారు సూచించారు.ఈ కార్యక్రమంలో ప్రముఖ వ్యాపారవేత్త బోడపట్ల వెంకన్న-మంగమ్మ,ఉడుగు శ్రీనివాస్ రావు-అరుణ దంపతులు,పలువురు బంధుమిత్రులు పాల్గొన్నారు.

## సర్వే వివరాలు పకడ్బందీగా ఆన్లైన్ చేయాలి

- జిల్లా కలెక్టర్ జితేష్ వి.పాటిల్..



**కొత్తగూడెం బ్యూరో, కెరటం న్యూస్**

జిల్లాలో ఈ నెల 9 నుంచి చేపట్టిన ఇంటింటి సర్వే కార్యక్రమంలో స్వీకరించిన కుటుంబాల వివరాలను అత్యంత పకడ్బందీగా ఆన్లైన్ లో నమోదు చేయాలని డేటా ఎంట్రీ ఆపరేటర్లకు జిల్లా కలెక్టర్ జితేష్ వి.పాటిల్ సూచించారు. గురువారం ఐడీఓసీ కార్యాలయంలో కంప్యూటర్ ఆపరేటర్లకు నిర్వహించిన అవగాహన కార్యక్రమానికి ఆయన హాజరై తగు సూచనలు చేశారు. జిల్లాలో సర్వే విజయవంతంగా జరుగుతుందని, అదే తరహాలో ఎలాంటి పొరపాట్లు జరగకుండా ఆన్లైన్ లో ప్రతి కుటుంబ వివరాలను నమోదు చేసేందుకు చర్యలు చేపట్టబోతున్నామని చెప్పారు. ఇందులో డేటా ఎంట్రీ ఆపరేటర్లు అత్యంత కీలకంగా వ్యవహరించాలని చెప్పారు. కుటుంబాల వివరాలు అంశాల వారీగా ప్రత్యేక ఫార్మేట్ లో నమోదు చేసేటప్పుడు ఎలాంటి తప్పులు చోటు చేసుకోకుండా జాగ్రత్తలు వహించాలని అన్నారు. అంశాల వారీగా ఒకటికి రెండుసార్లు సరిచూసుకొని ఆన్లైన్ లో నమోదు చేయాల్సిన బాధ్యత ఆపరేటర్ల పై ఉందని అన్నారు. ఒక్కొక్క ఆపరేటర్ కు నిర్దేశించిన కుటుంబాల సంఖ్య ఆధారంగా ఆన్లైన్ లో వారి వివరాలను నమోదు చేస్తారని చెప్పారు. వివరాలను ఆన్లైన్ నమోదు ప్రక్రియను సూపర్వైజర్లు, ప్రత్యేక అధికారులు ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తారని తెలిపారు. ఆన్లైన్ నమోదు ప్రక్రియ విషయంలో డేటా ఎంట్రీ ఆపరేటర్లు పూర్తిస్థాయిలో అవగాహన కలిగి ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సీపీఓ సంజీవరావు, మాస్టర్ ట్రైనీలు పాల్గొన్నారు..

# చదువుతోనే సమాజంలో ఉన్నత స్థానం...

- జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్
- పందిళ్ళపల్లిలో ఆకస్మిక తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్





**ఖమ్మం బ్యూరో, కెరటం న్యూస్**

చదువు తోనే సమాజంలో ఉన్నత స్థానం సాధించవచ్చని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అన్నారు. గురువారం కలెక్టర్, చింతకాని మండలం పందిళ్ళపల్లి లోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆకస్మిక తనిఖీ చేశారు. కలెక్టర్, పాఠశాల నందు తరగతి గదులు తిరుగుతూ, విద్యా భోదన ప్రకియను పరిశీలించారు. పాఠశాలలో ఆరవ తరగతి క్లాస్ రూం లోకి వెళ్లి ఉపాధ్యాయురాలు ఇంగ్లీష్ బోధిస్తున్న తీరును పరిశీలించి, విద్యార్థులతో కలిసి ఇంగ్లీష్ పాఠాన్ని విన్నారు. అనంతరం టీచర్ లా బోర్డుపై ఇంగ్లీష్ పాఠాన్ని, గ్రామర్ ను పిల్లలకు సులువుగా అర్థమయ్యే విధంగా కలెక్టర్ బోధించారు. పుస్తకంలో ఉన్న పాఠ్యాన్ని పిల్లలతో ఉచ్చరిస్తూ చదివించారు. విద్యార్థుల తో ముచ్చటిస్తూ పాఠశాలలో బోధన విధానం, సమస్యలు ఏమైనా ఉన్నాయా, పాఠశాలలో ఇంకా కావాల్సిన వసతులు, జీవితంలో ఏలాంటి ఉద్యోగం చేయాలి, ఏం అవ్వాలి అనుకుంటున్నారు, తల్లిదండ్రుల ఆశయం మొదలగు వివరాలను కలెక్టర్, పిల్లలను అడిగి తెలుసుకున్నారు. డిజిటల్ లాబ్ లో పిల్లలతో కలెక్టర్ నేలపై కూర్చొని డిజిటల్ క్లాస్ ను వీక్షించారు. కంప్యూటర్ యొక్క ప్రయోజనాలు, మారుతున్న టెక్నాలజీ వలన పిల్లలకు మంచి, చెడు గురించి కలెక్టర్ వివరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జీవితంలో నిర్దేశించుకున్న లక్ష్యాల సాధన దిశగా విద్యార్థులు ఇప్పటి నుంచే కృషి చేయాలని అన్నారు. పాఠశాల విద్యార్థులు తాము నిర్దేశించుకున్న గమ్యాలను ప్రతి రోజూ ఉదయం లేవగానే ఒకసారి డైరీలో రాసుకోవాలని అన్నారు. లక్ష్యం సాధన దిశగా మన ప్రయాణం చేరుకునేందుకు మనల్ని మనం సన్నద్ధం చేసుకోవాలని కలెక్టర్ విద్యార్థులకు సూచించారు. విద్యార్థులు వారి ఆరోగ్యం, ఎదుగుదల పట్ల కూడా శ్రద్ధ వహించాలని, పౌష్టికాహారం తీసుకోవాలని, జంక్ ఫుడ్ తినే అలవాట్లు తగ్గించుకోవాలని అన్నారు. జిల్లాలోని ప్రభుత్వ పాఠశాలలో చదివే విద్యార్థులకు రెండు జతల ఏకరూప దుస్తులు, పాఠ్య పుస్తకాలు, నోట్ బుక్స్ ఇచ్చామని, నాణ్యమైన పౌష్టికాహారం అందించేందుకు ముందుగా జిల్లాలోని 50 ప్రభుత్వ పాఠశాల లో కిచెన్ గార్డెన్ ఏర్పాటు చేసి కూరగాయలు పండిస్తున్నామని విద్యార్థులు వాటిని సంరక్షణించే బాధ్యత తీసుకోవాలని తెలిపారు. విద్యార్థులు ఆంగ్ల భాషలో సంభాషించే దిశగా వారిని టీచర్ లు ప్రోత్సహించాలని తెలిపారు. ప్రస్తుత తరుణంలో ఇంగ్లీషు భాష అవసరం గురించి పిల్లలకు కలెక్టర్ వివరించారు. కలెక్టర్ తనిఖీ సందర్భంగా పాఠశాల హెచ్ఎం, టీచర్లు తదితరులు ఉన్నారు.

## మండల స్థాయిలో ప్రథమ స్థానంలో త్రివేణి





**ఖమ్మం ఎడ్యుకేషన్, కెరటం న్యూస్**

చెకుముకి టాలెంట్ టెస్ట్ ఖమ్మం నగరంలోని త్రివేణి పాఠశాలకు చెందిన విద్యార్థులు చెకుముకి టాలెంట్ టెస్ట్, జోన్-3 లో మండల స్థాయిలో ప్రథమ బహుమతిని పొంది జిల్లా స్థాయికి ఎంపికయ్యారు. పదో తరగతి చెందిన జోషిత, తొమ్మిదవ తరగతికి చెందిన రిషిత మరియు సరయు లు చెకుముకి టాలెంట్ టెస్ట్ లో ప్రథమ బహుమతిని పొంది జిల్లా స్థాయి టాలెంట్ టెస్ట్ కి ఎంపికయ్యారు. రికాబ్ బజార్ స్కూల్ ఆవరణలో జరిగిన కార్యక్రమంలో జన విజ్ఞాన వేదికకు చెందిన కార్యకర్తలు విద్యార్థులకు బహుమతులు అందించారు. ప్రథమ బహుమతి పొందిన విద్యార్థులను పాఠశాల డైరెక్టర్ డాక్టర్ గొల్లపూడి వీరేంద్ర చౌదరి పాఠశాల ప్రిన్సిపల్ రాజేంద్రప్రసాద్ లు అభినందించి భవిష్యత్తులో మరిన్ని విజయాలను సొంతం చేసుకోవాలని ఆశీర్వదించారు .ఈ కార్యక్రమంలో కృష్ణవేణి త్రివేణి విద్యాసంస్థల డైరెక్టర్ యార్లగడ్డ వెంకటేశ్వరరావు పాఠశాల సి ఆర్ ఓ కాట్రగడ్డ మురళీకృష్ణ పాఠశాల వైస్ ప్రిన్సిపల్ స్వప్న ముస్తఫా అశోక్ క్యాంపస్ ఇంచార్జ్ చార్లెస్ సందీప్ మరియు ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## ఈవిఎం గోడౌన్‌ను తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్



**ఖమ్మం బ్యూరో, కెరటం న్యూస్**

ఈవిఎం గోడౌన్ ను జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ గురువారం తనిఖీ చేశారు. నెలవారి తనిఖీల్లో భాగంగా కలెక్టరేట్ ఆవరణలో గల ఈ.వి.ఎం. గోడౌన్ ను జిల్లా కలెక్టర్, అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డితో కలిసి తనిఖీ చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అధికారులతో మాట్లాడుతూ, ఎల్లప్పుడూ అప్రమత్తంగా ఉండాలని, తాళం వేసి ఉన్న గోడౌన్ రూమ్ సీల్ ను పరిశీలించి డబుల్ లాక్ సిస్టమ్ ఏర్పాటు చేయాలని ఆదేశించారు. భద్రతా సిబ్బంది షిఫ్టుల వారీగా చేస్తున్న డ్యూటీ సమయాన్ని అడిగి తెలుసుకొని హాజరు రిజిస్టర్ ను పరిశీలించారు. అనంతరం తనిఖీ రిజిస్టర్ లో జిల్లా కలెక్టర్ సంతకం చేశారు. భవనం ఆవరణలో చెత్తా చెదారం లేకుండా పరిశుభ్రంగా ఉంచాలని, నిరంతరం అప్రమత్తంగా ఉండాలని ఆదేశించారు. ఫైర్ ఎక్విప్మెంట్ కండీషన్ పరిశీలించాలని సూచించారు. కలెక్టర్ వెంట కలెక్టరేట్ ఎన్నికల విభాగం పర్యవేక్షకులు సిహెచ్. స్వామి, కలెక్టరేట్ ఎన్నికల డిటి అన్సారీ, సంబంధిత అధికారులు, తదితరులు ఉన్నారు.

## జిల్లాస్థాయి వైజ్ఞానిక ప్రదర్శనలో మొదటి బహుమతి పొందిన నారాయణరావుపేట ఆశ్రమ పాఠశాల విద్యార్థి కంగాల రాకేష్ వర్ధన్



**కెరటం న్యూస్ ప్రతినిధి దుమ్ముగూడెం నవంబర్ 21:** అన్నపురెడ్డిపల్లి లో జరిగిన జిల్లాస్థాయి వైజ్ఞానిక ప్రదర్శనలో గిరిజన సంక్షేమ శాఖ భద్రాచలం ఐ టి డి ఏ కు చెందిన దుమ్ముగూడెం మండల నారాయణరావుపేట ఆశ్రమ పాఠశాల తొమ్మిదో తరగతి విద్యార్థి కంగాల రాకేష్ వర్ధన్ ఉత్తమ ప్రతిభ కనబరిచి మొదటి బహుమతి గెలుపొందాడు. ఈనెల 18,19,20 తేదీలలో అన్నపురెడ్డిపల్లిలో 52 వ రాజ్య స్టారియ బాల్ వైగ్యానిక్ ప్రదర్శినలు (ఆర్ ఎస్ బి వి పి) జరిగాయి. ఈ ప్రదర్శనలలో 2024 ఫోకల్ థీమ్ విభాగంలో సైన్స్ %డ% టెక్నాలజీ ఫర్ సుస్టఐనబ్లె ఫ్యూచర్ అంశంలో కంగాల వర్ధన్ ప్రతిభ కనబరచగా మొదటి బహుమతి పొందాడు. ఈ సందర్భంగా గురువారం పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్ కుంజా శ్రీనివాస రావు, డిప్యూటీ వార్డెన్ మల్లం వెంకటేష్ ఉపాధ్యాయులు కారం సర్వేశ్వరరావు దొర నాగభూషణం, కోటేశ్వరరావు, బాలాజీ, గైడ్ ఉపాధ్యాయులు సురేష్, రవి, కళ్యాణి, సుభద్ర, శ్యాం, హరిలాల్, కృష్ణ పి ఈటి వెంకటేష్, విద్యార్థి తల్లి దండ్రులు అభినందిం చారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు కుంజా శ్రీనివాసరావు మాట్లాడుతూ పాఠశాల విద్యార్థులు రాకేష్ వర్ధన్ ని ఆదర్శంగా తీసుకుని తమలో ఉన్న ప్రతిభను వెలికి తీసి కొత్త కొత్త ప్రయోగాల ద్వారా నూతన ఆవిష్కరణలు చేయాలని కోరారు. నిజజీవితంలో ఈ ప్రాజెక్టు ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని విద్యార్థులందరూ, సైన్స్ పరికరాలను ఉపయోగించి వృద్ధిలోకి రావాలని కోరారు.

## చెకుముకి టాలెంట్ టెస్ట్ విజేతలకు బహుమతులు అందజేసిన తాసిల్దార్ అశోక్ కుమార్



**కెరటం న్యూస్ ప్రతినిధి దుమ్ముగూడెం నవంబర్ 21:** దుమ్ముగూడెం మండల కేంద్రం లక్ష్మీనగరం ప్రాథమిక పాఠశాలలో నిర్వహించిన మండల స్థాయి చెకుముకి టాలెంట్ టెస్ట్ విజేతలకు గురువారం దుమ్ముగూడెం తాసిల్దార్ అశోక్ కుమార్ బహుమతులను సర్టిఫికెట్లను అందజేశారు. మండలానికి చెందిన 13ఉన్నత పాఠశాలలలో నవంబర్ 7వ తేదీన నిర్వహించిన పాఠశాల స్థాయి చెకుముకి టాలెంట్ టెస్ట్ లో విజేతలుగా గెలుపొందిన వారికి గురువారం జనవిజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో కోఆర్డినేటర్ ఏజెప్రభాకర్ సమక్షంలో చెకుముకి టాలెంట్ టెస్ట్ నిర్వహించారు పోటీలలో 25 మంది విద్యార్థులు పాల్గొనగామొదటి బహుమతిని పర్ణశాల జిల్లా పరిషత్ పాఠశాల విద్యార్థులు గెలుచుకోగా, రెండవ బహుమతిని కె రేగుబల్లి 1( లక్ష్మీ నగరం ) ప్రభుత్వ గిరిజన బాలికల ఆశ్రమ పాఠశాల విద్యార్థినిలు, మూడవ బహుమతిని బిసి గురుకులం విద్యార్థులు గెలు పొందారు. తెలుగు మీడియం విభాగంలో నరసాపురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు మొదటి బహుమతి పొందారు. మండల స్థాయిలో విజేతగా నిలిచి విద్యార్థినీ విద్యార్థులు నవంబర్ 28 న జరిగే జిల్లా స్థాయి పోటీలలో పాల్గొంటారని కో ఆర్డినేటర్ ఏ జె ప్రభాకర్ తెలిపారు. బహుమతి ప్రధానోత్సవం కార్యక్రమంలో పాల్గొన్న దుమ్ముగూడెం తాసిల్దార్ అశోక్ కుమార్ విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ జిల్లా స్థాయిలో జరిగే చెకుముకి టాలెంట్ టెస్ట్ లో ప్రతిభ కనబరిచి చత్తాచాటాలని విద్యార్థులను కోరారు.